No. M. R. 3152 Estd. 1930
LICENCE NO. 4.

# జమీన్ రైతు

THE ZAMIN RYOT
AN ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)
సంపాదకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 19 సంచిక 31 | శుక్రవారం— 30-7-48 —నెల్లూరు | వెల 0-2-0

## ఇనాములు : హైకమాండు సలహా

—(o)—

చిన్న ఇనాందార్లకువున్న భూములలో సగమునకు పట్టాయిచ్చి, మిగత సగమునకు పరిహారం ఇచ్చునట్లు కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు, రివిన్యూమంత్రి కళా వెంకటా్రవుగారు ఒక నిర్ణయానికొచ్చారట. వ్యక్తిప్రాతిపై దానంచెయ్యబడ్డ చిన్న ఇనాములవిషయంలో కాఠిన్యంచూపుట అంత భావ్యంకాదని మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్ ప్రభృతులు అభిప్రాయపడ్డట్లు తెలుస్తున్నది.

# చెన్నపురి ప్రజా ప్రేమరసవాహినులలో పండిట్ నెహ్రూ

సుమారు పదిసంవత్సరాల క్రితం, భారత ప్రధానియైన రెండు వత్సరాల తర్వాత. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చెన్నపురికి ఆగమనంచేశారు. స్వతంత్రభారత నౌకా "ఉష" అంటోది విహారం గావించుటకు మార్చిలో విశాఖపట్టణ మునరెందారు. ఆసియారాజ్యాల ఆర్థిక సంఘాసంపు సమావేశ ప్రారంభోత్సవానికి గతమాసంలో 'కాశ్మీ' రూటికి అరుదెంచారు. ఇప్పుడు మదరాసు మెట్టినారు.

అట్టి భారతప్రధాని రాక చెన్నపట్టణ ప్రజాచకోరములకు చంద్రదర్శన మైనదనుటనిస్సందేహము. నయనానందమూర్తియైన యమ్మహా భాగునకు ప్రజాపీకం స్వాగతమిచ్చారు.

అతని అమృతమధురాతి మధురప్రబోధనానందే కాంతో తన్మాసవహృదయపద్మాలు వికసించినవి. కర్తవ్యమును పాటించినవి.

పండిట్‌జీరాక ఇంతటి ప్రాముఖ్యము వహించడం అతను భారత సర్మకుట చక్రవర్తియగుటచేకాదు. కాంగ్రెస్ మహాసంస్థకు అధినేతగా అరుపాళ్లురాష్ట్రపతిపీఠమధిష్ఠించిన కారణమేకాదు. వీటన్నిటితోపేకాక భావి భారతప్రశాంత నిర్వాహణ పరిపాలనా కార్యభార మాతనిపైయున్నది-

కావుననే యాతనింతటి ప్రజాకర్షణీయుడైనాడని అనవలసియున్నది.

పూజ్య బాపూజీ దుర్మరణానంతరం ఒకశకం పరిసమాప్తమైనది. విశ్వప్రేమ సత్యాహింసలలో పునీతమైన ఒకధర్మశకం మంతరించింది- అనంతరంలోనే, ధర్మము, సత్యము, శాంతిమృగ్యమై భారతదిగ్విదిక్ తలములలో అజ్ఞానగాఢతమస్సు ఆవరించింది. మహాత్ముడు, అమరిన ఆచణాశయాలు ఒకసారి ఆదృశ్యమైయ్యే వాతావరణం విజృంభించినది.

ఇక ఆ మహాత్ముని పవిత్రాశయ మార్గానుగుణ్యంగా దేశాన్ని నడిపించగలవారెవరనే శ్రీ జవహర్‌లాలా నెహ్రూ అని భారత హృదయం ప్రతిధ్వనించింది.

బాపూజీ ఒకప్పుడు "నెహ్రూ నావారసు" అన్నాడు. అనడమే కాదు. నేటికీ మన కర్తవ్యములందు ప్రతిధ్వనిస్తూనే యున్నది. "దైర్యశాలి, ఉదాత్త దేశసేవాదారకుడు. శాంతమూర్తి, రాచకార్య నిర్వహణ దీక్షదక్షుడు. గిట్టనివారు వారి తెరంగులాతనిగూర్చి విమర్శించవచ్చుకాని యాతనిగూర్చి విమర్శించుట వారు వారి తెలివితక్కువను వెల్లడిచేసినవారగుదురు.

"వైవిధ్యవిభుండవలచిన మహోద్యోగము, పురోగమనవిద్ధియుండి రాజనీతి విశారదునకొప్పవలసి వివేచనాజ్ఞానమైనిష్యం యాతనిలో తొణికిసలాడుచున్నాయి.

క్రియాశీల ఆతనిలోగల ఒక ప్రత్యేకలక్షణం. అంతేకాదు. శ్రమవాది. అదృష్టంతోనే రాజ్య సమస్యలు పరిశీలిస్తున్నాడు. ఇంతటి అతివాదియయ్యు అశాంతి రేకెత్తకపోవడు. నిర్మలమైన మాణిక్యం రాటివాడుకాకపోతే చెన్నపురి ప్రజా ప్రవాహామాతనికి సుస్వాగతమిచ్చింది.

కాలానుగుణ్యంగా క్లిష్టపరిస్థితుల నధిగమించడంలో ఆయన చూపుచున్న కార్యదీక్ష, దూరదృష్టి అతనికొక అమూల్యప్రతిభను తెచ్చాయి అని చెప్పవలసియున్నది.

రాజకీయ వాదిగనైనా, వ్యక్తిగతంగా నైనా బాపూజీకి తర్వాత భారతప్రజానీక అభిమానమును జూరగొన్నది ఒక జవహర్‌లాలేనని గంటాపదంగా చెప్పవచ్చు.

దేశవ్యవహారముల యందుకంటె విదేశవ్యవహారములయందు దాతనికి అభిరుచిప్రజ్ఞకలదు.


మద్రాసులో 25 తేదీ జరిగిన బహిరంగసభకు హాజరైన లక్షలకొలది ప్రజాసమూహ క్రమశిక్షణనుచూచి విస్మయమందుచున్న పండిట్ నెహ్రూ.

ఒకప్రఖ్యాత అమెరికా రచయిత అన్నట్లు "విశ్వలక్ష్యదగల తన అంతర్జాతీయ వాదంతో భారతదేశానికి ఒక మహోన్నత స్థానం లభింపజేశాడు. జహాన్యాత రాజకీయదేశాలలో అంతర్జాతీయ సమస్యల నిస్వార్థకంగా సక్రమంగా ఆలోచించి నిర్వహించుప్రజ్ఞగల మహావ్యక్తి.

చెన్నార్ బాక్స్ అభిప్రాయం చూడండి. "ప్రాపంచికపరిణామ చరిత్రజ్ఞానబలంచేత ఆయనకున్నంత టిబిటన్ మా త్రివర్గంలో నహా ఒక్కరికిలేదు.

రాచరిక, సాంఘిక, విధానాల, సర్వతోముఖంగా తనలో ప్రతిబింబించినవ్యక్తి- ఒక విప్లవకారుడే కాదు, రష్యా, అమెరికా జర్మనీ, ఇతర దేశాలలోయింతటి రాజకీయతత్వవేత్తమరొకరు లేరు.

ఇంతటి మహనీయునకు చెన్నపురి సుస్వాగతమివ్వటలో ఆశ్చర్యమేముంది?

అయితే ఇట్టి సత్కార్యము లాతనికొక్కడా జరుగలేదనికాదు ఇంతకంటె మిన్నగా జరిగి యుండవచ్చు. ఇంతకంటె మహావైభవంగా జరిగియుండవచ్చు. కాని, ఇప్పుడున్న ప్రశాంతము చూపిన ప్రత్యేకాదర్శాభిమానాలు, గౌరవమర్యాదలెక్కడ జరుగలేదేమో! జనులంతా ప్రజాస్వామ్య ప్రశాంత దృష్టితో తన్ను చూచినందుకే ఆతడు మించిందేమిటాని.

ఎప్పటికులేయని బాలబిరుదైనం క్రిక్కిరిసిన ప్రజాసమూహ జయజయధ్వానాలతో మా...

★ రెండవ 12వ పేజీలో


9-7-48 తేది శ్రీహరికోటలో జరిగిన రైతు మహాసభకు హాజరగుటకు స్థానిక శాఖామంత్రి శ్రీ చంద్రమౌళిగారు పడవలో పోతున్నప్పటి దృశ్యం.

## గుఱ్ఱముల అమ్మకము

★

(1) అక్లెక్ గుఱ్ఱము:- స్వారీకి, బండికి రెంటికి పుపయోగపడును. ఆరు సంవత్సరముల వయసు.

(2) నాటు (అద్దము తెలుపు) బండికి, స్వారీకి రెంటికి పునయోగపడుచున్నది. జట్టు లాగనేర్చియున్నది. వయస్సు నాలుగు సంవత్సరములు లోపేవున్నది.

పూర్తి వివరములకు:—
నెల్లూరు వెంకటరెడ్డి,
పడుగుపాడు—కోవూరు పోస్టు
నెల్లూరు జిల్లా.



కోవూరు బోర్డు హైస్కూలు ప్రారంభోత్సవ సందర్భమున హాజరైన ప్రముఖుల ఛాయాచిత్రం.

# చెన్నపురిలో పండిట్ నెహ్రూ

(1వ పేజీ కొరవ)

[illegible]త్వమంతోను చెన్నపురవరము ఒక్కసారి హర్షాతిరేకంతో అతని సందర్శనం చేసినదానికంటె భాగ్యమేమికావాలి.

అయితే ఆయన మహదానందమందినారు. కాని నన్ను గౌరవించేమార్గం ఇదికాదన్నారు. దేశదౌర్భాగ్య పరిస్థితిలో జాతీయప్రభుత్వస్థాపనకు తగిన సహకారం, చేయడమొక్కటే నన్ను గౌరవించుట మన్నారు. ఆమాటొక్కటేచాలు ఆతని గొప్పతనానికి నిదర్శనం.

ఆయనున్న మూన్నాళ్ళలోగూడ తీరుబాటులేని కార్యక్రమం. అసలు ఆయన రాకకు ఒక కారణం కరైకూడి రసాయనశాస్త్ర పరిశోధనా కేంద్రానికి శంకుస్థాపనా మహోత్సవం. భారతదేశానికంతా యిలాంటి కేంద్రమొక్కటే కాబట్టిన్నీ; ఒక ప్రత్యేకావసరమున్న ముందున్నట్టిన్నీ; దూరప్రయాణం చేసిన కాలహరణమును లెక్కచేయకవచ్చు. రసాయన శాస్త్రీయ విజ్ఞానాన్ని సక్రమమార్గంలో వినియోగించి మానవాభ్యున్నతిని సాధింతురుగాతమని ఆశాభావం వెల్లడించారు.

ఆయన కార్యక్రమం పౌరసన్మానంతో ప్రారంభమైంది. భారతప్రజా హృదయసీమల్లో నిల్చిపోయిన విశిష్టవ్యక్తి కాబట్టే ఆయనకు నగరములో పౌరసన్మానం సమకూరింది. ఈ సన్మానంలో చాతుర్యాలనుగురించే ఆయన ఎక్కువగా ప్రస్తావించారు. "అంతర్జాతీయ దృష్టితోగాని, జాతీయ దృష్టితోగాని మనం ప్రతిదానిని పరిశీలించడంవల్ల పెద్ద సమస్యలను పరిష్కరించలేము సరికదా చిన్నసమస్యలనుగూడా పరిష్కరించలేము. [illegible] మతతత్వాలను నిర్మూలించడానికి బద్ధకంకణులమయ్యాము. అలాగే సంకుచిత రాష్ట్రీయ దురభిమానాన్ని సైతం మేమ్ము సహించలేము. అయితే స్వరాష్ట్రాభ్యుదయాన్ని కాంక్షించడం దోషంగాదు" అని అన్నారు నెహ్రూ. ఇది ఎంతో వాస్తవికతతో కూడుకొనివుంది. [illegible] సమర్థిస్తూ వాటివేటితో జరిగే చిల్లరతగాదాలకు ఎంత [illegible] అంగ్రకటన.

❋

మద్రాసు మహానగరిప్రజా సంరంభం, [illegible] మహాసంరంభం మహిమాన్వితమయింది. అందరు అతనిరాకను [illegible]. "భారత [illegible] లాగస్వాగతులౌతూ. తప్పువారలకు [illegible] కాలన్నారు. ప్రజాసేవకానికి [illegible]. అహంకారంతో [illegible] ఆరిక్తాన్ని [illegible]

కొంటూ తిరగడానికి యత్నించే స్త్రీకి సంఘంలో స్థానంలేదని గర్జించారు. కాశ్మీర్ వీరవనితలను ఆదర్శంగా పెట్టుకొమ్మని హితోపదేశం గావించారు. వనితా ప్రపంచానికిదొక మేలుకొలుపుగా పరిగణించవచ్చు.

❋

ప్రభుత్వాధిపతిగావున్న అనుభవాన్ని, దేశనాయకుడుగా కాంగ్రెసుకార్యకర్తలకిచ్చిన కర్తవ్యబోధన చెప్పుకోతగ్గది. కాంగ్రెసు రక్షించిన మహోన్నతాదర్శాలను పాటించాలని కాంగ్రెసు సేవకుల నుద్బోధించారు—సిఫారసులుపట్టిపెట్టి వీరితో పరిపాలన సాగించవద్దని కాంగ్రెసువాదులను హెచ్చరించారు.

"మీరు ప్రస్తుతం ప్రదర్శిస్తున్న చిత్తంతో, నిష్పాక్షికంగా ఆలోచించగల మేధావులను [illegible]" ఒక చెణుకువిసిరారు. "మద్రాసువారు నేను మాదించేప్రకారము నడుచుకొనేపక్షంలో నా మాటకునాకు వారినాయకత్వాన్ని అంగీకరించుటకు అభ్యంతరంలేదని" అద్భుత ఉత్తరప్రాంతీయుడుగా అభిప్రాయం వెలిబుచ్చారు.

❋

మదరాష్ట్ర సమస్యల్లో అత్యంత ముఖ్యమైనది. విషమము, క్లిష్టమైన హైదరాబాద్ సమస్యను గూర్చి గంభీరంగా అభిప్రాయాలను వెలిబుచ్చారు. "హైదరాబాద్ యిండియన్ యూనియన్లో చేరవలసిందే. లేకపోతే సంస్థానమే కుదిపిపెట్టుకొని పోతుంది" అని హెచ్చరిక చేశారు. హైదరాబాదుతో యుద్ధంచేయము. సమానుల మధ్య యుద్ధంకాని సామంతులతోగాదు. అవసరమైతే సైనికచర్యలు తీసుకొంటా"మని అన్నారు. [illegible] "బందిపోటు దొంగల ఆటమాయిసీక్రింద వున్న ప్రభుత్వంతో రాయబారాలు సాగించడం సార్థకమా అని రాజకీయవేత్తగా అన్నారు. నైజాం రాయబారాల ప్రసక్తితెచ్చి, హైదరాబాద్ పై సామంతులగల అధికారాలను, ప్రభువును '[illegible]' అని మందలించారు.

అన్నిచోట్లా అభిమానులే ముస్లింలీగును రద్దు చేసుకొంటే మద్రాసులో మాత్రం నిలబెట్టి ప్రయత్నించడానికి ఆశ్చర్యపడ్డారు. "యిక్కడ లీగ్ సాతంత్ర్యాలనే పట్టుకొని ప్రాకులాడడానికి వాంఛిస్తే వారికి వెంటనే పాకిస్థాను దయచెయ్యుమని మర్యాదగా హెచ్చరించారు.

❋

"నేను నిర్ణయించుకొన్న కార్యక్రమాన్ని మెప్పుకు తప్పి సంచరించలేదు. నేనుచేసిన వాగ్దానాలనే పాటించలేకుండా వున్నా"నని ప్రధానిగా వాపోయ్యారు. పౌరసత్వంపేరుతో అన్నిరకాల దుష్కార్యాలకు పురికొల్పి ప్రభుత్వాన్ని దేశాన్ని నాశనంచేసే కమ్యూనిస్టు—సోషలిస్టుల దృక్పథాలను సహించమన్నారు. ఎవరి పరిస్థితులను వారు బాగుచేసుకొనుటకు ప్రతిఒక్కరికి హక్కువున్నదన్నారు. సామాజికవ్యవస్థను మార్పుచేయడానికి అధికారముందన్నారు. "కాని అది శాంతముగా, సహకారభావంతో ప్రయత్నానికి వచ్చునెవ్వండి. లేదా యితరవిధాలుగా మీ ప్రయత్నాన్ని నెంకొల్పండి" అని చాటారు. "స్వాతంత్ర్యంవల్ల తమకు సంక్రమించిన హక్కులనుగురించి బిగ్గరగా కేకలుపెట్టేవారు, స్వాతంత్ర్యంవల్ల తమమీదపడిన బాధ్యతలనుగూడా నిర్వర్తించడానికి సంసిద్ధులుగా వుండాలని చెప్తూ, విధులను నిర్వర్తిస్తేనేగాని హక్కులు సంక్రమించవని పునరుద్ఘాటించారు.

❋

మొత్తానికి పండిట్ నెహ్రూ 24, 25, 26 తేదులలో జరిగిన కార్యక్రమంలో చర్చించని విషయం లేదు. ఈసందర్భం ఆయన హృదయభారాన్ని తీర్చిందనవచ్చు-మనకానందాన్ని కూర్చినదనవచ్చు.

## నెల్లూరుజిల్లా కాంగ్రెస్ సభ్యత్వపు ఖాళీలు

జిల్లాకాంగ్రెసు సభ్యులగు కొల్లపనేని వెంకటకృష్ణప్రసాద్, పొన్నలూరు వీరరాఘవరెడ్డి, బొల్లగూడూరు శంకరయ్యగార్లు ప్రమాణపత్రముపై సంతకముచేసి 25 తేది లోపుగ పంపని కారణాన, రాష్ట్ర సంఘమువారి ఉత్తర్వుప్రకారం జిల్లాకాంగ్రెసు సభ్యత్వము కోల్పోయిరి.

ఈ సభ్యత్వఖాళీలు యీనెల 31 తేది జరుగనున్న జిల్లాకాంగ్రెసు సమావేశములో భర్తీచేయబడును, తర్వాత జిల్లాకాంగ్రెసు ఎన్నికలు జరుగును.

మన్నేపల్లి హనుమంతరావు.
కార్యదర్శి.

## హైదరాబాద్ సమస్య

నైజాం విషయం మంత్రిరాజ్య సమితికి తీసుకపోను సర్ డాక్టర్ మాంక్టన్ ప్రయత్నం చేస్తున్నారు. కామన్సు సభ నైజాం విషయమై యీరోజు (30 తేది) రెండుగంటలసేపు చర్చిల్. కామన్వెల్తు మంత్రి నోయెల్‌బేకర్ ముఖ్యంగా యీ విషయమై ప్రసంగిస్తారట. ఎంత రహస్యంగ చెప్పినా బ్రిటిషువారు హైదరాబాదుకు అండగా నిలిచేస్తున్నారని దీనివల్ల యిదివ్యక్తమవుతున్నది. భారతప్రభుత్వం నిజాం విషయమై ఒక అధికారప్రకటన గావిస్తుందట.



మద్రాసులో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పాల్గొన్న పౌరసభకు హాజరయిన 5 లక్షల ప్రజాసమూహంలో ఒక భాగం.

Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press 99 Thipparajuvari St., Nellore.